తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 215
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం 17-03-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009




2లో

# అబ్ కీ బార్ మోదీ సర్కార్

సార్వత్రిక ఎన్నికల తేదీల ప్రకటనకు ముందు నాగర్కర్నూలు వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. అబ్ కీ బార్ మోదీ సర్కార్.. మూడో సారి అధికారం తమదేనంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణలో కూడా బీజేపీ గాలి వీస్తుందని.. 400 సీట్లు గెలవడమే తమ లక్ష్యమంటూ మోదీ పేర్కొన్నారు. నాగర్కర్నూలు బీజేపీ విజయ సంకల్ప సభలో ప్రధాని మోదీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు.. అంటూ పేర్కొన్న మోదీ.. ఈ రోజు 2024 ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తారన్నారు. ఎన్నికల తేదీల కంటే ముందే ప్రజలు ఫలితాలను ప్రకటించేశారన్నారు. నాగర్ కర్నూల్ లో జన సందోహం అదే చెబుతోందని.. ఇంత పెద్ద మొత్తంలో స్పందన నిన్న మల్కాజ్ గిరిలో చూసానంటూ వ్యాఖ్యానించారు. పెద్ద మొత్తంలో వృద్దులు, పిల్లలు, మహిళలు అందరూ రోడ్డు పైకి వచ్చి బీజేపీకి మద్దతు తెలిపారన్నారు. ఇది చూసి చాలా అద్భుతంగా అనిపించిందన్నారఅసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల్లో BRS పై విపరీతమైన కోపం చూసానని.. తెలంగాణ ప్రజలు మోదీని తిరిగి ఎన్నుకోవాలని చూస్తున్నారన్నారు. మూడోసారి మోదీ సర్కార్.. అంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణను గెట్ వే ఆఫ్ సౌత్ అంటారని కోడ్ రాక ముందే ఇక్కడి ప్రజలు సిద్ధమయ్యారని పేర్కొన్నారు.

# హామీని ఉల్లంఘించి అరెస్టు చేశారు



- ఎమ్మెల్సీ కవితను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచిన ఈడీ అధికారులు..
- సుప్రీంకోర్టులో ఇచ్చిన హామీని దర్యాప్తు సంస్థ ఈడీ ఉల్లంఘించింది
- కవిత లాయర్ విక్రమ్ చౌదరి
- సుప్రీంలో ఇచ్చిన ప్రకటన కోర్టు ఉల్లంఘన కిందకి రాదు
- ఒక్క ఆర్డర్ అనుకూలంగా ఉంటే.. దానిని నిరవధిక కాలానికి అన్వయించుకోవద్దు
- సుప్రీం కోర్టులో చెప్పిన 10 రోజుల గడువు ఎప్పుడో తీరింది
- ఈడీ తరపున న్యాయవాది జోయబ్ హుసేన్
- సుప్రీం కోర్టులో చెప్పిన 10 రోజుల గడువు ఎప్పుడో తీరింది.

...మిగతాది 2 లో

# బహుజనులకు మరొక్క దోర వచ్చిండు

...మిగతాది 2 లో

# ప్రతీ గడపకు గ్యారెంటీ

...మిగతాది 2 లో

- ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం
- బీజేపీ, బీ ఆర్ ఎస్ రెండూ ఒక్కటే
- పార్లమెంట్ ఎన్నికల్లో వాటికి ప్రజలే సరైన బుద్ధి చెప్పాలి
- మీ ఆశీస్సులతోనే గెలిచి గృహ నిర్మాణ మంత్రిని అయ్యాను
- మొన్ననే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించుకున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచి, జీళ్ళ చెర్వు లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం



# మోగింది నగరబేరి




- లోక్సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు
- తొలి దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న
- రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న
- మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న
- నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న
- ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న
- ఆరో దశ ఎన్నికల పోలింగ్ మే 25న
- ఏడో దశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న
- జూన్ 4న లోక్సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
- ఓటు హక్కును వినియోగించుకోనున్న 97 కోట్ల మంది ఓటర్లు
- ఎన్నికల షెడ్యూల్ పై మీడియా సమావేశంలో సిఇసి రాజీవ్ కుమార్

...మిగతాది 2 లో

# బడేమియా చోటేమియా
## కేంద్రంలో మోడీ.. రాష్ట్రం లోని కేడి

...మిగతాది 3 లో



# బీఎస్పీ కి ఆర్ఎస్ పీ రాజీనామా

జయభేరి, హైదరాబాద్ మార్చ్ 16

బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ)కి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా చేశారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్ అధికారికంగా ట్వీట్ చేశారు. బరువెక్కిన హృదయంతో బీఎస్పీని వీడాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను ఈ సందేశాన్ని టైప్ చేయలేకపోతున్నాను. దయచేసి క్షమించండి.. తనకు మరో మార్గం లేదు. కొత్త దారి ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులకు అనుగుణంగా కొత్తదారిలో నడుస్తాను. ఇటీవల తెలంగాణలో తీసుకున్న నిర్ణయాలు పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాను. స్వేరోగా తాను ఎవరినీ నిందించను. తనను నమ్మిన వారిని మోసం చేయను. పొత్తు ఒప్పందంలో భాగంగా ఎన్ని ఒడిదుడుకులొచ్చినా ముందుకు సాగాల్సిందే. కష్టసుఖాలు పంచుకోవాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం.

జనరల్ న్యూస్
jayabheridaily.com
ప్రభాత జయభేరి

▸▸ మొదటిపేజీ తరువాయి

## అబ్ కీ బార్ మోదీ సర్కార్

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని.. విమర్శించారు. తెలంగాణ అభివృద్ధిని రెండూ పార్టీలు అడ్డుకుంటున్నాయన్నారు. గత 10ఏళ్లలో ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం కృషిచేసిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ తో తెలంగాణకు ఒరిగేది ఏం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని.. రెండు పార్టీల తెలంగాణ ఆశయాలను నాశనం చేశాయంటూ పేర్కొన్నారు.దేశ ప్రజల గుండెల్లో బీజేపీ ఉందని, ఈ సారి తమకు 400 సీట్లు రాబోతున్నాయని మోదీ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు తనను మళ్లీ ప్రధానిగా చూడాలనుకుంటున్నారని.. ఈ సారి తెలంగాణ నుంచి అత్యధికంగా సీట్లను గెలిపించాలని కోరారు. తమ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి జరిగిందని.. కానీ కాంగ్రెస్ పాలనలో దోచుకోవడమే సరిపోయిందని తెలిపారు. మోదీ కుటుంబం అంటే 140 కోట్ల భారతీయులు అని.. మోదీ గ్యారెంటీ అంటే అన్ని గ్యారెంటీల అమలు అంటూ ప్రధాని పేర్కొన్నారు.గతంలో కాంగ్రెస్ పాలనలో పేదరిక నిర్మూలన జరగలేదని.. తమ హాయంలో కోట్లాది మంది పేదరికం నుంచి బయటపడ్డారంటూ మోదీ పేర్కొన్నారు. 70ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశం అభివృద్ధి చెందనలేదని.. తాము ఏంటో గత పదేళ్లలోనే చూపించామని పేర్కొన్నారు. తెలంగాణలో 67 లక్షల మందికి ముద్ర లోన్లు ఇచ్చామని మోదీ పేర్కొన్నారు.తెలంగాణలో 17కు 17 లోక్ సభ స్థానాలను గెలిపించాలని.. తెలంగాణలోనూ కమలం వికసించాలని మోదీ కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని.. మోదీ పేర్కొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆశీర్వదించాలని మోదీ కోరారు. కుటుంబ పార్టీలు దోచుకున్నాయని.. అవినీతి చేసిన వారిని వదిలిపెట్టమని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను.. కోర్టులో హాజరు

సుప్రీంకోర్టులో ఇచ్చిన హామీని దర్యాప్తు సంస్థ ఈడీ ఉల్లంఘించిందని ఎమ్మెల్సీ కవిత లాయర్ విక్రమ్ చౌదరి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. హామీని ఉల్లంఘించి అరెస్టు చేశారని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టయిన ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు.. రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. సీబీఐ స్పెషల్ జడ్జి ఎంకే నాగ్పాల్ ముందు ఎమ్మెల్సీ కవిత తరఫు లాయర్ విక్రమ్ చౌదరి, మోహిత్ రావు, ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్, ఎన్కే మట్టా వాదనలు వినిపిస్తున్నారు. ఈ సందర్భంగా ఈడీ సమన్లు ఇచ్చినప్పుడు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని విక్రమ్ చౌదరి న్యాయమూర్తికి తెలిపారు. 2023, సెప్టెంబర్ 15న ఈడీ తరఫున సమన్లు ఇవ్వమని, కవితను అరెస్టు చేయబోమని చెప్పారని వెల్లడించారు. అదే నెల 26న మరోసారి వాదనలు జరిగాయని, ఈడీ న్యాయవాదులే వాయిదాలు తీసుకున్నారని తెలిపారు.సుప్రీంకోర్టులో చెప్పిన అన్ని విషయాలతో ఒక అప్లికేషన్ వేస్తామని చెప్పారు. సుప్రీంలో మౌఖికంగా చెప్పిన మాటను ఈడీ ఉల్లంఘించదన్నారు. ఈడీ విచారణకు కవిత సహకరించారని చెప్పారు. అయినా కవితను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఈడీ అడిగినప్పుడల్లా కవిత విచారణకు హాజరయ్యారని వెల్లడించారు. కోర్టు పరిధిలో ఉండగా మళ్లీ సమన్లు జారీచేశారన్నారు. కవిత పిటిషన్ ఇంకా సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉన్నదని, తనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంను కోరారని వెల్లడించారు. కవితకు ఇచ్చిన రిలీఫ్ ఇంకా అమల్లో ఉందన్నారు. నళిని చిదంబరంకి ఇచ్చిన రిలీఫ్ కవితకు ఇవ్వాలని కోరామన్నారు. దీనిపై శుక్రవారం వాదనలు జరిగాయన్నారు. లైవ్లో ఉన్న వాదనలను దేశమంతా చదివారని చెప్పారు. కేసును 19న విచారిస్తామని సుప్రీం కోర్టు జడ్జి చెప్పారన్నారు.

'ఆ తర్వాత కొద్దిసేపటికే కవిత నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. సాయంత్రం అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో 160 సెక్షన్ కింద సీబీఐ 8 గంటలపాటు విచారించింది. ఈ నెల 19న సుప్రీంకోర్టులో మరోసారి విచారణ ఉంది. అప్పటి వరకు ఈ కేసు విచారణ ఇక్కడ నిలుపుదల చేయాలి. అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వండి' అంటూ కవిత తరఫు న్యాయవాది కోర్టును కోరారు.అంతకుముందు కవితతో మాట్లాడేందుకు 5 నిమిషాలు సమయం కావాలని విక్రమ్ చౌదరి కోరారు. అందుకు జడ్జి అనుమతించారు. ఈ సందర్భంగా శుక్రవారం నుంచి తనను న్యాయవాదులతో మాట్లాడనివ్వలేదని న్యాయమూర్తికి దృష్టికి కవిత తీసుకొచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు కోర్టుకు తీసుకొస్తామని 11 గంటలకు తెచ్చారని అన్నారు.

ఈడీ న్యాయవాది వాదనలు.. కాగా, ఈడీ తరపున న్యాయవాది జోయబ్ హుసేన్ వాదనలు వినిపిస్తూ.. తీవ్రమైన చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. మీడియాలో వచ్చిన విషయాలను పరిగణలోకి తీసుకోవద్దన్నారు. సెప్టెంబర్ 15న వచ్చే 10 రోజుల్లో సమన్లు ఇవ్వం అని మాత్రమే చెప్పామన్నారు. విచారణ నుంచి మినహాయింపు ఇవ్వలేమని ఏఎస్జీ చెప్పారు. ఒక్క ఆర్డర్ అనుకూలంగా ఉంటే.. దానిని నిరవధిక కాలానికి అన్వయించుకోవద్దు. వేరేవారికి ఇచ్చిన ఉత్తర్వులను అన్వయించుకోవద్దని తెలిపారు. మధ్యంతర ఉత్తర్వును మొత్తానికి వర్తించుకోవడం మంచిది కాదన్నారు. సుప్రీంలో ఇచ్చిన ప్రకటన కోర్టు ఉల్లంఘన కిందకి రాదని చెప్పారు. తీవ్ర చర్యలు తీసుకోవద్దని ఎలాంటి ఉత్తర్వులు లేవన్నారు. కవిత సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి మాత్రమే చేశారని వెల్లడించారు. సుప్రీం కోర్టులో చెప్పిన 10 రోజుల గడువు ఎప్పుడో తీరింది. తర్వాత ఎన్నోసార్లు కోర్టులో విచారణ జరిగిందని చెప్పారు. సెప్టెంబర్ 15న ఇచ్చిన అండ్ టేకింగ్నే ప్రస్తావిస్తూ ఉన్నారు. కవిత దాఖలు చేసిన మధ్యంతర ఉత్తర్వులు లేవని చెప్పారు. నళినీ చిదంబరం కేసులో ఇచ్చిన ఉత్తర్వులనే అన్వయించుకుంటున్నారని, మీడియాలోని వార్తలనే పరిగణనలోకి తీసుకోవాలంటున్నారని చెప్పారు. అదే మీడియాలో కవితకు వ్యతిరేకంగా అనేక కథనాలు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారంలో సీఆర్పీసీ సెక్షన్లు ఇప్పుడు వర్తించవన్నారు.

## లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. లోక్సభతోపాటు నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ను కూడా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. షెడ్యూల్ వెల్లడితో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.సాధారణ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు, కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్ అసెంబ్లీకి ఇప్పుడు ఎన్నికలు జరగబోతున్నాయి. కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకోనున్నారని చెప్పారు.లోక్సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరో దశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడో దశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరగనున్నాయి. జూన్ 4న లోక్సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు.ప్రతి ఎన్నికల్లో డబ్బు ప్రభావం పెరుగుతోందని.. ఎన్నికల్లో డబ్బు ప్రభావాన్ని వందశాతం అడ్డుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. "దేశంలో మొత్తం 10.5లక్షల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 85 ఏళ్లు దాటిన వారు ఇంటి నుంచే ఓటు వినియోగించుకోవచ్చు. 12 రాష్ట్రాల్లో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ ఉన్నారు. దేశంలో మొత్తం ఓటర్లలో పురుష ఓటర్లు 49.7కోట్లు, మహిళా ఓటర్లు 47.1కోట్లు ఉన్నారు. 48వేలమంది ట్రాన్స్ జెండర్లు, 88.4లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థుల పూర్తి వివరాలను కేవైసి యాప్ లో చూసుకోవచ్చు. 1.85కోట్ల మంది యువతి తొలిసారి ఓటు వేయనున్నారు" అని వెల్లడించారు. దేశంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల వైపు ప్రపంచమంతా చూస్తోందని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయని... భారత ప్రజస్వామ్యబద్ధమైన ఎన్నికలను ప్రపంచం గమనిస్తుందన్నారు. ఎన్నికలకు 55 లక్షల ఇవిఎంలను సిద్ధం చేశామని చెప్పారు. కాశ్మీర్ కు కూడా నిర్వహించాల్సి ఉందన్నారు. ఈసారి దేశంలో మొత్తం 97కోట్లమంది ఓటర్లు ఉన్నారని.. ఎన్నికల ప్రక్రియలో కోటి 50 లక్షల మంది సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియపై సమీక్షించామన్నారు. ఎలాంటి పొరబాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించాలనేదే మా లక్ష్యమని చెప్పారు.

# బహుజనులకు మరొక్క దొర వచ్చిండు...

## మమతా వద్దంటా.. కేసీఆర్ ముద్దంటా....

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు స్వరూపం ఇదేనా..!?

**రాష్ట్ర రాజకీయాల్లో తెలంగాణ ప్రజలు కేసిఆర్ ను నమ్మి రెండుసార్లు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన అన్ని శాఖల్లో అన్ని రంగాల్లో అన్ని వ్యవస్థల్లో విధ్వంసం చేసి ఆర్థిక వ్యవస్థను కుదేలు చేశారని తెలంగాణ ప్రజలు కేసీఆర్ పరిపాలనను తూర్పారబట్టి ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. ఇది గడిచి వంద రోజులు కాకముందే ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బహుజనులను ఉద్ధరిస్తాను నేను కాన్షీరామ్ జ్యోతిబాపూలే అంబేద్కర్ మాయావతి ఆ తర్వాత బహుజన వాదాన్ని మోసుకొచ్చేది నాకు ఇంత పెద్ద బాధ్యతను ఇచ్చింది మేడం అంటూ తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్ష బాధ్యతను మోసుకొచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ ఐపీఎస్ రాజకీయంలోకి వచ్చిన తర్వాత తన ఇమేజ్ ని తానే బొంద పెట్టుకుంటున్నాడు. అని ప్రజల్లోంచి అనేక ఆరోపణలు వస్తున్నాయి ఈ నేపథ్యంలో 'జయభేరి' సగర్వంగా కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణను అందిస్తున్నాను.**



✍ జయభేరి, హైదరాబాద్ :

వందేళ్ల బహుజనుల చరిత్రలో బహుజనులను ఉద్ధరించిన వాళ్లను వేళ్ళ మీద లెక్క పెట్టుకోవచ్చు. ప్రతి రాజకీయ నాయకుడు ప్రతి రాజకీయ పార్టీ ఆ మహానుభావులను కచ్చితంగా వారి ఫోటోలను వాడుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ ఉంటారు. ఇదే నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజనులను ఉద్ధరిస్తా అంటూ బీఎస్పీ పార్టీ అధినేతగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా పదవి చేపట్టిన దగ్గర నుంచి రాజకీయంగా పెను సంచలనాన్నే సృష్టిస్తున్నాడు. చదువుకుంది ఐపీఎస్ పెరిగింది దళిత జాతిలో అయినా మంచి మర్యాదలు తెలివితేటలు అన్ని పొందుకున్నాడు కాబట్టి ఐపీఎస్ గా తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలో గురుకులాల ఇన్చార్జిగా పదవీ బాధ్యతలు తీసుకొని బహుజనల పిల్లలను హిమాలయ పర్వత అంచుల దాకా చేపట్టిన రాజకీయంగా ఎదగాలని చట్టసభల్లో కూర్చోవాలని ఆ అధికారం కోసం తహతహలాడుతూ ఏదోరకంగా పార్లమెంటులో కూర్చోవాలనే ఆశను నెరవేర్చుకోవాలని ఉద్దేశంతో ఇవ్వాలా రాజకీయ జీవితాన్ని అందించిన బీఎస్పీ పార్టీని వీడుతున్నాను అని చెబుతూ తెలంగాణ బహుజనలంతా నాతో కలిసి రావాలని పిలుపునిచ్చారు బాగానే ఉంది. అయ్యా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయంగా నువ్వు ఎవరితోనైనా పొత్తు పెట్టుకో దాన్ని తెలంగాణ ప్రజలకు ఎందుకు అండగడతావు. అదీ గాక తెలంగాణ ప్రజలు ఛీ అని తరిమి కొట్టి తిట్టిన తిట్టు తిట్టకుండా దొర బానిస పరిపాలనను తరిమి కొట్టి ప్రజా పాలనకు నాంది పలికితే ఆ ప్రక్రియ ఆ రాజకీయ ప్రక్రియ నీ కంటికి కనబడలేదా!? అభివృద్ధి మాటున అరాచకాల నీచ రాజకీయాలను చేసిన ఘనత కేసిఆర్ కు ఉండనే ఉంది కదా.. దాన్ని జీర్ణించుకోలేని ప్రజలు మొన్ననే ఆయనను ముఖ్యమంత్రి స్థానం నుంచి ప్రతిపక్ష నేతగా ఒక సాదాసీదా ఎమ్మెల్యేగా కూర్చోబెట్టారు. అదిగాక కేసీఆర్ గుణగణాలు నీకు తెలియని కావు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రమాణస్వీకారం చేయకుండా కాలు నొప్పి అంటూ తప్పించుకొని ఎలాగూ చేయక తప్పదు అన్న ఆలోచనకు వచ్చి చివరికి ఒక దళితుడు స్పీకర్ గా ఉన్న ఆయన చేతిలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశాడంటే కాలం ఎవరిని వదిలిపెట్టదు అన్న అర్థం ఐపీఎస్ చదువుకున్న మీకు అర్థం కాకపోతే ఎట్లా!?

నేను రాజకీయ నాయకున్ని పూర్తిగా నేను రాజకీయం చేస్తే తప్పు బయటి వాళ్లు చేస్తే సంసారం నేను చేస్తే వేబిచారం అని సమర్థించుకుంటున్నావు అది బాగానే ఉంది. మొన్నటి వరకు బిఎస్పి అధినేత ఒత్తిడి వల్లనే కేసీఆర్తో సంబంధాలు పెట్టుకున్నాడని అనుకున్నారు తెలంగాణ బహుజనలంతా. కానీ ఇప్పుడే అర్థమైంది ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు స్వరూపం అంటూ నిఅభిమానులే నిన్ను ప్రేమించే వారే కెసిఆర్ తో పొత్తును కొనసాగిస్తున్నాను అని చెప్పడంతో చి చి అంటూ చీదరించుకుంటూ నీ రూపాన్ని చూడలేకపోతున్నారు. ఎందుకంటే రాజకీయ నాయకులు తెల్లచొకాలు వేసుకుంటారు కానీ వాళ్ళ జీవితాలు అంతా కంపు కొడుతున్నాయి అని అర్థంతో వాళ్ళ జీవితాలు మలిన పడి మైలపడి స్వార్థంగా ఆస్తులు సంపాదించుకొని అధికారాన్ని అడ్డం పెట్టుకొని అన్యాయాలకు అవినీతికి తెగబడుతున్న ప్రజలు చూస్తూ మౌనంగా ఎందుకు ఉన్నారో తెలుసా? మీలాంటి చదువుకున్న వాళ్ళు రాజకీయంలోకి వచ్చి అదేదో పొడుస్తారని!? బహుజనులను ఉద్ధరిస్తారని!? అంతేకానీ నీ ఐపీఎస్ అధికారం ప్రజలకు అవసరం లేదు నీవు చేసిన మంచి చెడులే ప్రజలు తమ జ్ఞాపకాల్లో పెట్టుకొని నిన్ను దేవుడులా పూజిస్తారు అనే సత్యాన్ని ఏదోలాగా గ్రహించుకున్నారు. కానీ బిఎస్పీ పార్టీని వీడి కేసీఆర్ తో కొనసాగుతా అన్న మీ ఆలోచన విధానాన్ని చూస్తే నిజంగా నువ్వు బహుజనులకు మల్లోక దొరలాగా తయారవుతావు అని వాదన బహుజనుల్లో నుంచి బలంగా వినిపిస్తోంది.

గతంలో ఇదే కేసీఆర్ను తిట్టిన తిట్టు తిట్టకుండా ఆయనను చెడుగుడు ఆడుకున్న ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఇప్పుడు పార్లమెంటు ఎలక్షన్లో నాగర్ కర్నూల్ నుంచి ఎంపీ సీటు నీకు కేటాయించగానే బిజెపి మీద అక్కస్సు వెళ్ళదీస్తూ మోడీ మీడియా కాన్ఫరెన్స్ పెట్టి నాపై ఒత్తిడి తెచ్చారంటూ మైకు ముందర నీ అసలు స్వరూపాన్ని చూపిస్తూ బిఎస్పీ పార్టీని తెలంగాణలోనే బొందపెట్టినావు కదా!? అయినా బీఎస్పీ పార్టీ అంటే బహుజన్ సమాజ్ పార్టీ బహుజనలను ఆదుకుంటది అని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇచ్చి ఏనుగు బొమ్మను ఎంతో వర్ణించి ఇవ్వాలా మల్ల నువ్వు దొరకాడికి పోయి దొరతో పొత్తు పెట్టుకుని మళ్ళ నువ్వు తెలంగాణకు బహుజనులకు దొరలాగా తయారవుతావా!? దానికి ఎందుకు బహుజనుల దేవుళ్లను మహానుభావులను నీ నాలుక మీద వాళ్ల చరిత్రను వివరిస్తూ బహుజనుల ఓట్లను కొల్లగొట్టడానికి నువ్వు మారుస్తున్న రంగులను చూస్తే నీ అసలు స్వరూపం ఇదేనా అంటూ తెలంగాణ బహుజనలో ముక్కున వేలేసుకుంటున్నారు... బహుజనులను ఉద్ధరించింది మహాత్ముడు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి తర్వాత ఎవరైనా ఆయనలాంటి వాళ్ళు బహుజనుల్లో పుట్టుకొచ్చారా!? పుట్టుకొచ్చిన చివరకు నీలాగా దొర పాదాల దగ్గరికి వెళ్లి దొరతో పొత్తు పెట్టుకున్నా వారు ఈ చరిత్రలో బతుకును చివరిదాకా కొనసాగించారా!? ఒక్కసారి జ్ఞాపకం చేసుకో!? మాటిమాటికి రాజకీయ నాయకుడిగా మారిన తర్వాత మీలో ఎన్నో ఏళ్ల రాజకీయ చతురత బాగానే కనిపిస్తుంది. కానీ ఒక్కసారి కెసిఆర్ జీవిత చరిత్ర అని ఆయన పుస్తకాన్ని చదివేసి చూడు నీ ఐపీఎస్ కూడా పనికి రాకుండా పోతుంది... అందుకేనేమో ఐపీఎస్ కి రాజీనామా చేసి ఏకంగా రాజకీయాల్లోకి వచ్చి పొత్తుల పేరుతో ప్రజాస్వామ్య బద్ధంగా నేను పొత్తు పెట్టుకుంటే తప్ప అంటూ మైకుల ముందు నీ వాదనను వినిపించడం రాజ్యాంగం కల్పించిన హక్కు బాగానే ఉంది కానీ నిన్ను అభిమానించే కార్యకర్తలు అభిమానులు అందులో బాగా చదువుకున్న వారు పోయి తెలంగాణ ప్రజలు చీకొట్టిన వారితో పొత్తు పెట్టుకుంటే కనీసం నీకు డిపాజిట్ కూడా రాదని కుండ బద్దలు కొట్టినట్టు చెప్తున్నారు. మీ అభిమానిగా నేను కూడా మిమ్మల్ని ఫాలో అయ్యాను స్వేరోలో మంచి ఉద్దేశాన్ని తీసుకొచ్చి బహుజనుల పిల్లలను హిమాలయ పర్వత అంచుల దాకా తీసుకెళ్లి కాలం నీతో నడవదు నిన్ను అడిగి ముందుకు సాగదు సంకల్పం ఒకటే చాలదు దానికి సమయమే కదరా ఆయుధం అని నీ రాజకీయ సమయాన్ని ఆయుధంలా మలుసుకొని తెలంగాణ బహుజనుల మెడల మీద కత్తిని పెడుతున్నావు కదా... ఇదెక్కడి నీచ రాజకీయం ఇదెక్కడి కంపు బాగోతం... మాన్య కాన్షీరామ్ గారు చెప్పినట్టు ఎలాగో అలాగా నువ్వు చట్టసభల్లోకి వెళ్లాలి మనవాళ్లు అధికారాన్ని చేసి ఎక్కించుకోవాలి అన్న ఆయన మాటలను నేటి కాలానికి పోరాటం ద్వారా చేయడానికి సంకల్ప బలం లేదా!? దొరతో పొత్తు పెట్టుకుంటే రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతును కూడగట్టుకుని పార్లమెంటులో కూర్చొని అప్పుడు బహుజనుల వాదాన్ని వినిపిస్తారా!? డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్న మాటలు ఒక్కసారి గుర్తుకు తెస్తున్నాను సార్ బహుజనులకు నాయకుడు అవసరం లేదు బహుజనులను నడిపించేవాడు ఉంటే చాలు అన్న ఆయన మాటలను ఎట్లా మరిచిపోయారు?

అధికారం కోసం రోజుకో పార్టీని పూటకు జెండాను మెడలో వేసుకుంటున్న ఇలాంటి నీచమైన రాజకీయాలలో మీరు వచ్చి మీరు మైలబడిపోతున్నారు.. మీరెవరితో పొత్తు పెట్టుకున్నా బాగానే ఉండు కానీ తెలంగాణ ప్రజలు 10 ఏళ్ల రాక్షస పాలనలో విముక్తి కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కు ద్వారా కేసీఆర్ని ప్రతిపక్షంలో కూర్చోబెడితే అలాంటి నాయకుడి దగ్గరికి వెళ్లి మీరు పొత్తు పెట్టుకోవడం నీ విజ్ఞత కే వదిలేస్తున్నాం.... పైగా డిఎస్పి కి రాజీనామా చేసి కెసిఆర్ తో పొత్తు కొనసాగిస్తాను నన్ను బహుజనులంతా ఆదరించాలి అభిమానించాలి అని చెబుతున్న మీరు బహుజనుల వాంఛ ఏంటో బహుజనుల కోరిక ఏంటో బహుజనుల వాదం ఏంటో పూర్తిగా మరిచిపోయి పార్లమెంటులో ఎలాగైనా ఎంపీగా కూర్చోవాలన్నా అధికార వ్యామోహం మీ కళ్ళను కప్పివేస్తుంది... ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువగా అన్నట్టు పార్లమెంటు ఎన్నికల తరువాత కారు పార్టీ పూర్తిగా ఖాళీ అయిపోయే ఈ నేపథ్యంలో కేసీఆర్ తో పొత్తు పెట్టుకుని సంక నాకి పోతావు అంటూ జనాలు దుమ్మెత్తి పోస్తున్నారు... ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు అయినా మీరు మారరు ఎందుకంటే ఉన్నతమైన చదువులు చదువుకొని ఐపీఎస్ గా సేవలందించి ఒక మంచి పేరు తెచ్చుకున్న మీరు రాజకీయ అధికార దాహం పెరిగిపోతే మీరు మాత్రం ఏం చేస్తారు అసలు మీ స్వరూపం ఇది కాదు అని బహుజనులు బాధాతప్త హృదయంతో హెచ్చరిస్తున్నారు... బహుజనులారా ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని అనుకోవద్దు మనమే నాయకులుగా ఎదగాలి ఇలాంటి రంగులు మార్చే ఊసరవెల్లుల భరతం పట్టాలి... సరికొత్త రాజకీయానికి తెరలేపాలి నవభారత నిర్మాతలు మనమే కావాలి..



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత

## ప్రతీ గడపకు గ్యారెంటీ

ప్రతీ గడపకు ఆరు గ్యారెంటీ పథకాలు చేరుతాయని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజక వర్గంలోని కూసుమంచి, జీళ్లచెర్వు గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడుతూ.... వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మరి కొద్ది గంటల్లో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్నారు. వేసవికాలంలో నే శంకుస్థాపన చేసిన అన్ని రోడ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలందరి దీవెనలతో ఇందిరమ్మ



రాజ్యం వచ్చిందని, తాను కూడా గెలిచి పాలేరు నియోజకవర్గ ప్రజలు కోరుకున్న విధంగా గృహ నిర్మాణ శాఖ మంత్రిని అయ్యానని పేర్కొన్నారు. మొన్ననే భద్రాచలం వేదికగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిచ్చారని గుర్తు చేశారు. గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో లాభం పొందాలని కేంద్రంలో అధికారం లో ఉన్న ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారం లో ఉన్న ప్రభుత్వం డ్రామాలడుతున్నాయని ఆరోపించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజల కోరికలు నెరవేర్చాడానికి ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, హఫీజుద్దీన్, మదాసు ఉపేందర్, బారి వీరభద్రమ్, చెన్నా మోహన్, జూకురి గోపాల్ రావు , బజ్జూరి వెంకట్ రెడ్డి, పెంట్ర అంజయ్య, మంకెన వాసు, సూర్య నారాయణ రెడ్డి, జొన్నలగడ్డ రవి, యడవల్లి రామి రెడ్డి, అంజి రెడ్డి, వెంకట రత్నం, సె్రటం, పోటు లెనిన్, జిల్లా , నియోజక వర్గ, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలి
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు
- సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు
- సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పాత్రికేయులతో ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో:**



భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ కోరారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ లతో కలిసి జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ,భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు.

మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు.రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు,చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి.సర్వేలెన్స్ బృందాలను,ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను,వీడియో సర్వేలెన్స్ బృందాలను,ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సివిజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు.

రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని ,ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు.

అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర 5 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు.



## కామారెడ్డిలో దంచి కొట్టిన వర్షం

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 16 :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి ఎదురుతో కూడిన జోరు వాన కురిసింది. సుమారు గంటపాటు కూడిన గుండెపోత వర్షం కురిసింది. కామారెడ్డి మండలంలోని నరసన్నపల్లి,రామారెడ్డి మండలం రెడ్డి పేట తదితరుల గ్రామంలో వడగల వాన కురిసింది. కామారెడ్డి పట్టణంలోని పొలరోడ్లు జలమల అయ్యాయి. మురుగు కాలువలు పూర్తిగా వరద నీటితో నిండిపోవడంతో రోళ్ళపై వరద నీరు ప్రవహించింది. దీంతో ప్రజలు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షానికి తోడుగా విద్యుత్ సరఫరాను సంబంధిత అధికారులు నిలిపివేయడంతో కారు చీకట్లు కమ్ముకున్నాయి. రోడ్లపై నీరు ఉధృత్తంగా పార్థునంతో ఊళ్ళల్లో గుంతలు ఎక్కువగా ఉన్నాయో రోడ్డు ఎక్కడ ఉందో తెలియక పలువురు అవస్థలు పడ్డారు. కాగా కొద్దిసేపు వర్షం విరామం ఇచ్చి మళ్లీ మొదలైంది కాక కొంతమంది రైతులు వర్షంతో వర్షం వ్యక్తం చేస్తుండగా మరి కొంత మంది వరి పంట రైతులు చేతికొచ్చి పంట రాలిపోయి ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కామారెడ్డి నుండి దోమకొండ నడిపే బస్సు లు అనుకూలంగా నడపాలి

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 16 :**

కామారెడ్డి దోమకొండ బీబీపేట మండల గ్రామాల ప్రజల ప్రజలకు ప్రయాణానికి అనుకూలముగా ఆర్ టి సి బస్సులు నడపాలని ఆయా మండల గ్రామాల ప్రజలు కోరుతున్నారు కామారెడ్డి నుండి దోమకొండ బిబిపేట్ .మండలాలకు నడుస్తున్న బస్సులు వయ జంగంపల్లి.బీ టీ ఎస్ మీదగా బస్సులను నడుపుతున్నారని అలాగే 2 బస్సులను వయ ముత్యంపేట్ మీదుగా నడపాలని ఆయా మండలాల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఈ మార్గము నుండి నడిస్తే కామారెడ్డి కి ఈ మండలాల గ్రామాల ప్రజలకు సౌకర్యం పాత బస్టాండ్.కామారెడ్డి గంజ్ గేట్ ధర్మశాల అదే విదంగా డైలీ మార్కెట్ .ఇతర వ్యాపార సంస్థలు కిరాణ ఓల్ సెల్ షాపులు.. వివిద హాస్పటల్స్ . రైల్వేస్టేషన్ వెళ్ళే ప్రయాణికులకు దగ్గరగా ఉంటాయని ఇంక ఎన్నో సౌకర్యములు కలుగుతాయని ఆర్ టి సి వారు చొరవ చూపి ఈ మార్గం లో బస్సు నడిపిస్తే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

- శ్రీ సంత్ సేవాలాల్ లంబాడి కార్పొరేషన్ ఏర్పాటు



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 16 :**

మాచారెడ్డి మండలంలోని గజ్యా నాయక్ తండ చౌరస్తాలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ కి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ లంబాడి కార్పొరేషన్ పెట్టినందుకు మా ఎస్టీ కమ్యూనిటీ తరపున సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు కాంగ్రెస్ పార్టీ వెంటనే పేదల పార్టీ అన్నారు రానున్న ఎంపీ ఎలక్షన్లో మాచారెడ్డి మండలో భారీ మెజార్టీ ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు చలపురం రాజిరెడ్డి,గజ్యా నాయక్ తండా అధ్యక్షులు బన్సీ నాయక్,సీనియర్ నాయకులు అలీ బంజేపల్లి,పార్టీ అధ్యక్షులు సంజీవ్,కాకుల గుట్ట తండా అధ్యక్షులు తిరుపతి,మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మోహన్,రవీందర్ నాయక్,ఘన్పూర్ గ్రామ అధ్యక్షుడు సతీష్,మాక్కల రవి ఆటో యూనియన్ వారు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 16 :**

బిబిపేట్ మండలం మాందాపూర్ గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎం.ఎం.యు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ సహకారంతో శనివారం రోజున గ్రామ చావిడి వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ,ఎంపిడివో,గ్రామ ప్రత్యేకాధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ తో కలిసి ప్రారంభించారు ఇట్టి వైద్య శిబిరంలో హెల్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ విక్రమ్ 128 మందిని పరీక్షించి ఈ.సి.జి,బీపి,షుగర్,కంటి పరీక్షలు నిర్వహించి 57 రోగాల నిర్ధారణ కొరకు రక్త పరీక్షల నమూనాలు సేకరించి అందరికి మాత్రలు అందించారు ఈ సంధర్భంగా జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు శిబిరంలో సేకరించిన రక్త పరీక్షల ఫలితాలు రిజిస్టర్ చేసుకున్న మొబైల్ నంబర్ కు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దస్తిరాం, డివిజన్ మెంబర్ వినోద్ కుమార్, మండల చైర్మన్ నాగేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నవీన్,వైస్ చైర్మన్ స్వామి, హెల్త్ సూపర్ వైజర్ ప్రభావతి, ఎం.ఎల్.హెచ్.పి జ్యోత్స్న, సుజాత, ఎఎన్ఎంలు శ్రీలత,లక్ష్మి, సుధారాణి, ఆశా వర్కర్లు మంజుల, వెంకటలక్ష్మి, బుజ్జమ్మ, రాజమణి, సుగుణ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పేదలకు అండగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజక వర్గం లింగంపేట్ మండలం మెంగారం గ్రామానికీ చెందిన అనసూయ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు.మదన్ మోహన్ వెంటనే స్పందించి చికిత్స కొరకు రూ :1,25,000 / ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేశారు. పేషంట్ కు ఆపరేషను చేసి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఎల్లరెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశించారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ముందస్తుగా జాగ్రత్త



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 16 :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి రైల్వే స్టేషన్లో నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు కు నిరసనగా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కామారెడ్డి రైల్వే పోలీసులు రైల్వే స్టేషన్ లో శనివారం భారీ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైల్వే ఎ ఎస్సై సుధాకర్,రైల్వే స్టేషన్ మేనేజర్ సత్యం,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గోషామహల్ ఇన్ చార్జి నందకిషోర్ వ్యాస్ రాజీనామా

**జయభేరి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ గోషామహల్ ఇన్ చార్జి నందకిషోర్ వ్యాస్ పార్టీకి రాజీనామా చేసారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. తన రాజీనామా లేఖను కేటీఆర్ కి, తెలంగాణ భవన్ కి ఫ్యాక్స్ లో పంపించారు. సీఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేస్తున్న కృషికి ఆకర్షితుడినై తాను కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జాయిన్ అయినాని అన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

## బడేమియా - చోటేమియా కేంద్రంలో మోడీ.. రాష్ట్రం లోని కేడి

**జయభేరి, మేడిపల్లి :**




బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడి అధికారులు చేసిన అరెస్ట్ ఖండిస్తూ, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్వర్యంలో ప్రధాని మోడీకి వ్యతిరేఖంగా నిరసనలు వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు.ఎమ్మెల్సీ కవిత అనైతిక అరెస్ట్ ని ఖండిస్తు, కేంద్రంలోని మోడీ, రాష్ట్రం లోని కేడి కలిసి కట్టుగా బీఆర్ఎస్ పై కుట్ర పన్నారని మేయర్ ఆరోపించారు. మోడీ వచ్చే ముందు ఈడి వస్తుందని ఎద్దేవా చేసారు...గత ఎన్నికల ముందు బీజేపీ కాంగ్రెస్ లు బీఆర్ఎస్ పై కుట్రలు పన్నారని, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల మళ్ళీ బీజేపీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పై కుట్రలో భాగంగానే కవితని అరెస్ట్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు,బీ.ఆర్.ఎస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బడేమియా చోటేమియా (బిజెపి కాంగ్రెస్) కేంద్రంలో మోడీ, రాష్ట్రం లోని కేడి కలిసి కట్టుగా ఇద్దరూ కలిసి ఆడుతున్న డ్రామా అని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు.




## మాస్ కాఫీయింగ్ పేరిట పాఠశాలను బదనాం చేయడం తగదు

- ఈ దుష్ప్రచారానికి కారణం ఓ ఉపాధ్యాయ సంఘం నాయకుడు

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో:**



బిబిపేట మండలం మాందాపూర్ గ్రామంలో గల జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్షా కేంద్రం కొనసాగుతుంది.దీనిపై గత రెండు రోజులుగా కాచాపూర్ గ్రామ ప్రజలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు.దీనిలో భాగంగా విద్యార్థుల నుంచి ఉపాధ్యాయులు డబ్బులు తీసుకుంటున్నారని అలాగే మాందాపూర్ పరీక్ష కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరుగుతుందని సంబంధిత అధికారులకు తప్పుగా ఫిర్యాదు చేయడం జరిగింది. దీని వెనక కాచాపూర్ గ్రామంలోని కొంతమంది నాయకులు అలాగే గతంలో కాచాపూర్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై బిబిపెట్ మండలంకు వెళ్లిన ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు.దీనిని మాందాపూర్ గ్రామ ప్రజలు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దుష్ప్రచారం చేయడం పద్ధతి కాదని మాందాపూర్ గ్రామ ప్రజలు కాచాపూర్ గ్రామ ప్రజలను హెచ్చరించారు.కాచాపూర్ గ్రామం నుండి మాందాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలకు దాదాపు 50 విద్యార్థిని విద్యార్థులు మాందాపూర్ పాఠశాలలో చదువుకుంటున్నారు.దీనివల్ల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు మానసిక వేదనకు గురవుతున్నారన్నారు.కావున తక్షణమే ఈ దుష్ప్రచారాన్ని ఖండిస్తూ ఈ దుష్ప్రచారం మానివేసుకోవాల్సిందిగా మాందాపూర్ గ్రామ ప్రజలు అలాగే తల్లిదండ్రులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహణ

- జిల్లా జడ్జి ఎస్ ఎన్ శ్రీదేవి

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 16 :**

శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యం జిల్లా న్యాయస్థానం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఛైర్పర్సన్ ఎస్ ఎన్ శ్రీదేవి, సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి టి.నాగరాణి ఆధ్వర్యం లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి లోక్ అదాలత్ లో ప్రధాన న్యాయ మూర్తి ఎస్ ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ లోక్ అదాలత్ లో సివిల్ దావాలు,రాజీపడదగిన క్రిమినల్ కేసులు అనగా కొన్ని విషయాలలో మినహాయింపులు ఇచ్చి రాజీపడదగిన క్రిమినల్ నేరాలలో ఇరుపక్షాల ఆమోదం మేరకు రాజీపద్ధతిన కేసుల పరిష్కరానికి చట్ట అనుమతులు ఉన్నాయని విశదీకరించారు మరియు ఇతర కేసు లను రాజి పద్ధతిన పరిష్కరించు కోవాలని తెలిపారు.ప్రీ లిటిగేషన్ కేసులు (పి ఎల్ సి ) అనగా రెగ్యులర్ కోర్ట్ కి రాని కేసులు కూడా పరిష్కరింబడతాయి అని తెలిపారు. చట్ట పరిజ్ఞానం ప్రజలందరికి తెలిసి ఉండాలి అన్నారు.యాక్సిస్ టూ జస్టిస్ ఫర్ ఆల్ అనే నినాదాన్ని తెలిపారు. ఈ లోక్ అదాలత్ గురించి ప్రజలలో అవగాహనా తేవాలి అని మీడియా వారిని ఆమె కోరారు.ఇట్టి లోక్ అదాలత్ లో చాల కేసులు పరిష్కరించబడ్డాయి.లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస నాయక్, జూనియర్ సివిల్ జడ్జి కే. సుధాకర్,అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ దీక్ష.పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రాజగోపాల్ గౌడ్, ఇతరులు,ఏజిపి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీధర్ గారు,న్యాయ సేవ అధికార సంస్థ కామారెడ్డి సూపరింటెండెంట్ వి.చంద్ర సేన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ బిఎల్ పి అభ్యర్థి

- వడ్ల సాయి కృష్ణ



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 16 :**

బిఎల్ఎఫ్ భాగస్వామ్య పార్టీలైన ఎంసిపిఐయు,బహుజన లెఫ్ట్ పార్టీబిఎల్ పి,బహుజన కమ్యూనిస్టు పార్టీ, వర్కర్స్ పార్టీ,ప్రజా పోరాట సమితిల నుండి మొదటి జాబితాను బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ 1532024న ఓంకార్ భవన్ హైదరాబాద్ లో విడుదల చేశారు.జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుండి బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ బలపర్చిన బహుజన లెఫ్ట్ పార్టీబిఎల్ పి అభ్యర్థిగా వడ్ల సాయి కృష్ణను ప్రకటించినట్లు బహుజన లెఫ్ట్ పార్టీబిఎల్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిరిగాద సిద్ధిరాములు,ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రం లో ఉన్న బిఎల్ టీయూ, కార్యాలయం లో విలేకరుల సమావేశంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వడ్ల సాయి కృష్ణ, విద్యార్థి దశ నుండి పేద విద్యార్థుల కోసం అనేక ఉద్యమాలు నడిపారు, మరియు నీరు పేదలకు,కార్మిక పోరాటంలో పాల్గొన్నారు,బహుజనకు రాజ్యాధికం కోసం పోరాటం చేస్తున్నారు, అందుకని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో బహుజన సామాజిక వర్గాలు వడ్ల సాయి కృష్ణను,యం,పి,గా గెలిపించుకోవల్సిన బాధ్యత మన అందరిపై ఉంది ,సిరిగాద సిద్ధిరాములు అన్నారు.ఈ సమావేశంలో,కామారెడ్డి,యెల్లారెడ్డి,జుక్కల్,బాన్స్వాడ, తదితర అసెంబ్లీ నియోజకవర్గల నుండి బిఎల్ పి,నాయకులు,బహుజన లెఫ్ట్ మహిళా సంఘం, కామారెడ్డి,జిల్లా అధ్యక్షురాలు,గంగా మణి,జిల్లా ప్రధాన కార్యదర్శి,వడ్ల స్వప్న,శాంతమ్మ,గిరిజన మహిళ సంఘం,కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు,మల,బహుజన రైతు సంఘం,జిల్లా అధ్యక్షులు,చంద్ర కాంత్ రెడ్డి,బహుజన మహా సభ,జిల్లా అధ్యక్షులు, జిలుకర రాజాశేఖర్,బిఎల్ పి,జిల్లా నాయకులు, కాన్రే వార్ నగేష్,బిఎల్ టీయూ, జిల్లా నాయకులు, స్వామి,బాల్ కిషన్,గంగాధర్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరికలు



**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి మండలానికి చెందిన దాదాపు 200 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొండమల్లేపల్లి పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచులతో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే బాలు నాయక్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో పాత, కొత్తవారికి అందరికీ సముచిత న్యాయం జరిగేలా చూస్తామని, రాబోయే రోజుల్లో పరిస్థితుల ప్రకారం అందరికీ సరైన గౌరవం దక్కేలా చూస్తామని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ఐక్యమత్యంతో కృషి చేయాలని కోరారు. జానారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం కోసం తాను ఎంతగానో కృషి చేశానని, ఎంతోమంది నాయకులుగా ఎదిగేందుకు సహకరించానని పేర్కొన్నారు.ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ నేను ఈ స్థాయి వరకు వచ్చానంటే అది జానారెడ్డి గారి సహకారంతోనే నని గుర్తుచేశారు. జానారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో దేవరకొండ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో సహకరించారని, ఇప్పటి వరకు ఆయనకు ఓటు వేసే అవసరం రాలేదన్నారు. ఇప్పుడు ఆయన కుమారుడు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున ఆయన గెలుపు కోసం మనమంతా ఐక్యమత్యంతో పనిచేసి గెలిపించాలని కార్యకర్తలకు,నాయకులకు బాలునాయక్ సూచించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారిని పార్టీలో చేరుతున్న వారిని అందరిని నేను కాపాడుకుంటానని బాలునాయక్ పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నారని, ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ తులు మూడొంతులు ఖాళీ అయిందని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందని పేర్కొన్నారు.

# ఆర్గనైజేషన్స్ బెస్ట్ హెచ్ఆర్ ప్రాక్టీసెస్ నివేదిక

- ప్రజలే అత్యంత ముఖ్యమైన వనరు: జివి సుబ్రహ్మణ్యం , గౌరవాధ్యక్షుడు, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్, హైదరాబాద్
- కొత్తగా చేరినవారిలో 5.5% పరిశ్రమలో మొదటి ఆరు నెలల్లోనే సంస్థను విడిచిపెడుతున్నారు : కళ్యాణ్ దువ్వ, హెచ్ఆర్ ప్రాక్టీసెస్పై సర్వేచ్ఆర్ వ్యవస్థాపకుడు
- పెద్ద సంస్థలతో పోలిస్తే చిన్న, మధ్యతరహా సంస్థలు తమ ఉద్యోగుల నియామకం కోసం రిఫరల్స్పై ఎక్కువగా ఆధారపడుతున్నాయి: కళ్యాణ్ దువ్వా

**జయభేరి, హైదరాబాద్, మార్చి 16 :**

శుక్రవారం రాత్రి రెడ్ హిల్స్లోని ఫెడరేషన్ హౌస్లో జరిగిన కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (FTCCI) FTCCI HR అవార్డ్స్ 2023 యొక్క 5వ ఎడిషన్ను ప్రధానం చేసింది. వివిధ విభాగాల్లో 14 మంది విజేతలు, సంస్థలు, వ్యక్తులకు అవార్డులు అందించబడ్డాయి. ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ గౌరవాధ్యక్షుడు జివి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా, ASCI డైరెక్టర్ జనరల్ డాక్టర్ నిర్మల్య బాగ్చి అతిథిగా పాల్గొన్నారు. ఎఫ్టిసిసిఐ లీడర్షిప్ మీలా జయదేవ్, ప్రెసిడెంట్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ సింఘాల్, వైస్ ప్రెసిడెంట్ ఆర్ రవి కుమార్, హెచ్ఆర్ కమిటీ చైర్మన్ మీలా సంజయ్, నాలెడ్జ్ పార్ట్నర్, సర్వ్చేఆర్ వ్యవస్థాపకుడు కళ్యాణ్ దువ్వాతో పాటు వారు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జివి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. న్యాయశాఖ అధికారులు హెచ్ఆర్ నైపుణ్యాలను కూడా కలిగి ఉండాలన్నారు. వ్యక్తులను హ్యాండిల్ చేస్తున్నందున HRకి మరిన్ని నైపుణ్యాలు అవసరం. ప్రజలు చాలా ముఖ్యమైన వనరులు. HR అనేది జిగురు లాంటిది, ఇది మొత్తం బృందాన్ని పట్టేసి ఉంచుతుంది, వ్యూహాత్మక భాగస్వామి అవుతుంది.




డాక్టర్ నిర్మల్య బాగ్చీ మాట్లాడుతూ.. మనమందరం హెచ్ఆర్తో వ్యవహరిస్తాము. మనలో ప్రతి ఒక్కరిలో హెచ్ఆర్ వారికి(మానవ వనరుల నిపుణులు) ఉండే గుణగణాలు ఉన్నాయి. అలా ఉంది కాబట్టి, మనమందరం HR మేనేజర్లమే. మంచి హెచ్ఆర్ ప్రక్రియలు సాధారణ మనిషిని సూపర్ హ్యూమన్గా చేస్తాయి. పీపుల్ ప్రాసెస్లలో అత్యుత్తమ పద్ధతులను అనుసరించే సంస్థలను గుర్తించడం లక్ష్యం. ఇది విజయవంతమైన హెచ్ఆర్ ప్రక్రియలకు మద్దతిచ్చే కంపెనీని గుర్తించే చొరవ అని FTCCI ప్రెసిడెంట్ మీలా జయదేవ్ అన్నారు. మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఊహించిన విధంగా దేశం 30 ట్రిలియన్ US డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలంటే, మానవ వనరులను మార్గనిర్దేశం చేసే HR నిపుణులు కూడా అంతే బాధ్యత వహిస్తారని FTCCI వైస్ ప్రెసిడెంట్ R. రవి కుమార్ అన్నారు. హెచ్ఆర్ కమిటీ ఛైర్పర్సన్ మీలా సంజయ్ మాట్లాడుతూ.. అవార్డుల తీర్పు ప్రక్రియలో రెండు స్పష్టమైన పోకడలు కనిపించాయని చెప్పారు. ఒకటి, చాలా కంపెనీలు ఉద్యోగి నిశ్చితార్థ కార్యకలాపాలు, వారి సంతోషాన్ని పెంచే కార్యక్రమాలపై దృష్టి సారించాయి. కనుగొనబడిన మరొక ధోరణి ఏమిటంటే, చిన్న, మధ్యస్థ కంపెనీలు తమ హెచ్ఆర్ ప్రాక్టీస్లలో సాంకేతికతను ఉపయోగించడంలో చాలా వెనుకబడి ఉన్నాయి. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్స్ బెస్ట్ హెచ్ ఆర్ ప్రాక్టీసెస్ నివేదికను ఆవిష్కరించారు. హెచ్ఆర్ ప్రాక్టీసెస్ గురించి సర్వ్చేఆర్ వ్యవస్థాపకుడు కళ్యాణ్ దువ్వ మాట్లాడుతూ.. చిన్న, మధ్యతరహా సంస్థలు పెద్ద సంస్థలతో పోల్చినప్పుడు తమ ఉద్యోగుల నియామకం కోసం రిఫరల్స్పై ఎక్కువగా ఆధారపడతాయని అన్నారు. చిన్న, మధ్యతరహా కంపెనీల్లో ఉద్యోగి నియామకానికి అయ్యే ఖర్చు పెద్ద కంపెనీల కంటే 25% ఎక్కువ అని గమనించబడింది. సగటున, 5.5% కొత్త చేరినవారు పరిశ్రమ అంతటా మొదటి ఆరు నెలల్లోనే సంస్థను విడిచిపెడుతున్నారు.




# ఎన్నికల విధులను నిజాయితీగా.. నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

పార్లమెంట్ ఎన్నికల్లో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నోడల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల వ్యయ వివరాల నమోదు,ఎన్నికల కోడ్ ఉల్లఘనల పై తీసుకోవాల్సిన చర్యలపై నోడల్ అధికారులతో సమీక్షించారు.పార్లమెంట్ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని సెక్షన్ 28 ప్రకారం మనమంతా భారత ఎన్నికల కమిషన్ పరిధిలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని, మనం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని,మన పారదర్శకత ప్రతి అంశంలో స్పష్టంగా కనిపించాలన్నారు.ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు,సిబ్బంది పాల్గొనకూడదని స్పష్టం చేశారు.గోడలపై ఉన్న రాజకీయ పార్టీల వాల్ పోస్టర్లు,కటౌట్లు తొలగించాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకుల ఫోటోలు,క్యాలెండర్లు తక్షణమే తొలగించాలని తెలిపారు.రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు కప్పి ఉంచాలని కోరారు.మున్సిపల్,రెవిన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను,నగదు,మద్యం పంపిణీను గుర్తించడం,రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం,రికార్డు చేయడం చాలా కీలకమని,సివిజల్ యాప్,1950 టోల్ ఫ్రీ నెంబర్,ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.



ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు,మద్యం పంపిణీ అరికట్టడమే మన లక్ష్యమని,సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని అన్నారు.నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని,నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు. అక్రమ నగదు,మద్యం పంపిణీ జరగకుండా జాగ్రత్తలు వహించాలని,ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు.ఈ సమావేశంలో నోడల్ అధికారులు రాజారాం, బావయ్య,మురళీకృష్ణ,శ్రీనివాస్ రెడ్డి,మధుసూదన్,రఘునాథ్, ఏవో మసూర్ అహ్మద్,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ మేడ్చల్ జాతీయ రహదారిపై నిరసన



**జయభేరి, మేడ్చల్ :**

రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు కు నిరసనగా శనివారం మేడ్చల్ పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నాయకులు జాతీయ రహదారి పై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు అప్రజాస్వామికమైన అనైతికమని తీవ్రంగా ఖండించారు. కేంద్రం లో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ డౌన్ డౌన్, బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, నాయకులు రాజ మల్లారెడ్డి, ముద్దుల శ్రీనివాస్ రెడ్డి, భాగ్యరెడ్డి, విష్ణు చారి, మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల మీద అవగాహన సదస్సు ఏర్పాటు

- నల్లగొండ జిల్లా సమావేశ మందిరంలో 5 వ స్థాయి సంఘం అధ్యక్షులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

**జయభేరి, నల్లగొండ :**

మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా ప్ర.ప సమావేశ మందిరంలో 5 వ స్థాయి సంఘం అధ్యక్షులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే గుడ్లను, పాలు నాణ్యత గా ఉండేలా చూసుకోవాలని సంబంధించిన అధికారులకు సూచించారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోని గ్రామాలలో బాల్య వివాహాల మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. శిశు గృహాలో ఉన్న శిశువులను ఆరోగ్యంగా ఉండేలా సంరక్షణలో ఎలాంటి అవాంతరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడి సెంటర్ లలో 6 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు పిల్లలకు బాల అమృతం సరైన సమయంలో ఇచ్చి వారి ఎదుగుదలకు అందరు సహకరించాలి. CDPO లు,అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీ లకు బాలింతలకు పౌష్టికాహారం ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం జడ్పీటిసి ధనవత్ భారతి, చందంపేట జడ్పీటిసి బుజ్జి, DWO సక్కుబాయి,సి.డి.పి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం కేజ్రీవాల్కు ఊరట... బెయిల్ మంజూరు..

**జయభేరి, న్యూఢిల్లీ:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ సెగలు రేపుతోంది. ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకున్న ఈడీ అధికారులు.. తాజాగా ఎమ్మెల్సీ కవితను కూడా అరెస్టుచేశారు. ఇవాళ కోర్టులో హాజరుపర్చారు. ఈ క్రమంలోనే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్కు శనివారం కోర్టు నుంచి ఊరట లభించింది. రౌస్ అవెన్యూ కోర్టుకు శనివారం కేజ్రీవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వాదోపవాదాల తర్వాత ధర్మాసనం కేజ్రీవాల్ కు బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్ష పూచీకత్తు, రూ.15 వేలు బాండ్పై రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా.. ఇదే కేసులో గతంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరుకావాలని కేజ్రీవాల్కు 8 సార్లు సమన్లు జారీ చేసింది. అయినప్పటికీ.. ఒక్కసారి కేజ్రీవాల్ విచారణకు హాజరుకాలేదు. ఈ క్రమంలో కేజ్రీవాల్ విచారణకు సహకరించడంలేదని కోర్టుకు ఈడీ ఫిర్యాదు చేసింది. ఈడీ ఫిర్యాదుతో కేజ్రీవాల్కు కోర్టు సమన్లు జారీ చేయడంతో.. విచారణకు హాజరు కాగా.. కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# ఈ సారి ప్యారాచూట్ లీడర్స్ కే టిక్కెట్లు




**జయభేరి, హైదరాబాద్, మార్చి 16:**

భారతీయ జనతా పార్టీ విడుదల చేసిన రెండో జాబితాలో ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నేతలకే టికెట్లు ఖరారు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు సంపాదించి మూడో సారి నరేంద్రమోదీని ప్రధాన మంత్రిని చేయాలనే లక్ష్యంతో కమలనాథులు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి పార్టీలో చేరిన నలుగురు నేతలకు బీజేపీ టికెట్లు ఇచ్చారు. దీనిపై గత కొంత కాలంగా బీజేపీలో పనిచేస్తున్న సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఇది సహజమే.మొదటి జాబితాలోనూ ఫిరాయింపు దార్లకే పెద్ద పీట వేశారు. రెండో జాబితా అంతే. ఇక మూడో జాబితాలో రాబోయే రెండు సీట్లు ఫిరాయింపు నేతలకే ఇవ్వడం ఖాయం. తెలంగాణలో బలపడ్డామంటున్న బీజేపీకి బలమైన అభ్యర్థులు లేరా ? ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, మాజీ ఎంపీ గొడం నగేష్ ను బీఆర్ఎస్ పార్టీ నుంచి రప్పించి కాషాయం కండువా కప్పిన మూడు రోజుల్లోనే టికెట్టు ఇచ్చారు. ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న బీజేపీ గోండు వర్గానికి చెందిన గొడం నగేష్ ను బరిలోకి దించడం ద్వారా విజయం సాధించాలని అనుకుంది. ఆదిలాబాద్ బీజేపీ టికెట్టు ఆశించిన సిట్టింగ్ ఎంపీ సోయంబాపురావు, మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ లు తీవ్ర అసంతృప్తి జ్వాలలతో రగులుతున్నారు. పార్టీలో ఉన్న తమను కాదని బీఆర్ఎస్ పార్టీ నేతకే టికెట్టిస్తారా అని వారు మండిపడుతున్నారు. పార్టీకి ఎవరూ లేని సమయంలో బీజేపీలో చేరి పోటీ చేసి.. ఎంపీగా గెలిచానని సోయం బాపూరావు అంటున్నారు. పార్టీలో తనకు అవమానం జరిగిందని.. పార్టీ మారి పోవడానికి సిద్ధమని ఆయన అంటున్నారు. మహబూబాబాద్ ఎస్టీ రిజర్వుడ్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ ను బీజేపీ బరిలోకి దించింది. ఇటీవల వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి సీతారాం నాయక్ ఇంటికి వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఢిల్లీకి పిలిపించి ఆయనకు కేంద్ర నేతలతో కాషాయ కండువా కప్పి ఎన్నికల బరిలోకి దించారు. మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సైదిరెడ్డిని నల్గొండ ఎంపీ బరిలో దించారు. బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పిన సైదిరెడ్డి కమలం పార్టీలో చేరిన మూడు రోజులకే టికెట్ దక్కించుకున్నారు. బీజేపీ మొదటి జాబితాలోనూ బీఆర్ఎస్ అభ్యర్థులు.. బీజేపీ అభ్యర్థులుగా ఎంపీ ఎన్నికల్లో బరిలోకి దించారు. మొదటి జాబితా ప్రకటించడానికి ముందు నాగర్ కర్నూలు ఎంపీ పోతుగంటి రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరిపోయారు. వారికి టిక్కెట్లు ఇచ్చేశారు. పోతుగంటి రాములు కుమారుడికి చాన్సిచ్చారు. ప్పటికే 9 మంది అభ్యర్థులను మొదటి జాబితాలో ప్రకటించింది. నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్, కరీంనగర్ నుంచి బండి సంజయ్, భువనగిరి నుంచి బూర నర్సయ్య గౌడ్, మల్కాజిగి నుంచి ఈటల రాజేందర్, సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, హైదరాబాద్ నుంచి మాధవి లత, జహీరాబాద్ నుంచి బీబీ పాటిల్, నాగర్ కర్నూలు నుంచి భరత్, చెవేళ్ల నుంచి కొండ విశ్వేశ్వర్ రెడ్డి పోటీ చేస్తారు. ఇందులో బండి సంజయ్, కిషన్ రెడ్డి మాత్రమే బీజేపీని అంటి పెట్టుకుని ఉన్నారు. మిగతా అంతా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారే. రెండో జాబితాతో కలిసి మొత్తం తెలంగాణలో పదిహేను స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు అయింది. ఇంకా రెండు స్థానాలు పెండింగ్ లో ఉన్నాయి. ఒకటి ఖమ్మం నియోజకవర్గం కాగా.. మరొకటి వరంగల్ నియోజకవర్గం. ఈ రెండింటిలోనూ ఫిరాయింపు దార్లకే చాన్సివ్వనున్నారు. ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారు. సొంత పార్టీ నేతలకు పెద్దగా బలం లేకపోవడంతో ఇతర పార్టీల నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. రెండు రోజుల కిందట జలగం వెంకట్రావు పార్టీలో చేరారు. అయితే ఆయనకు టిక్కెట్ ప్రకటించలేదు. మరో కీలక నేత కూడా బీజేపీ తరపున పోటీకి సిద్ధమయ్యారన్న ప్రచారం జరుగుతోంది. వరంగల్ నుంచి ఆరూరి రమేష్ పేరు ప్రచారంలో ఉంది. అంటే ఆ రెండు సీట్లు కూడా ఫిరాయిపు దారులకే ఇస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన డీకే అరుణ రాజకీయ మార్పులతో గతంలోనే కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. ప్రస్థుతం మాజీ కాంగ్రెస్ నాయకురాలైన డీకే అరుణను ఎన్నికలబరిలోకి దించారు. దీంతో మరో సీనియర్ నాయకుడైన జితేందర్ రెడ్డి అసంతృప్తికి గురయ్యారు.మెదక్ పార్లమెంటు బరిలో మాజీ ఎమ్మెల్యే ఎం రఘునందన్ రావును దించారు. రఘునందన్ రావు గతంలో టీఆర్ఎస్ పార్టీలో పనిచేసి, ఆపై బీజేపీ తీర్థం స్వీకరించారు. గతంలో దుబ్బాక నుంచి ఎమ్మెల్యేగా ఉప ఎన్నికల్లో గెలిచారు. పెద్దపల్లి పార్లమెంట్ బరిలో బీజేపీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ ను రంగంలోకి దించారు. ఆయన బీఆర్ఎస్ లో మండల స్థాయి నేత. మొత్తం మీద బీజేపీ ఇతర పార్టీల్లో బలమైన అభ్యర్థులకు కాషాయ కండువా కప్పి వారికే బీజేపీ టికెట్లు ఇవ్వడంపై కమలం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. సొంత పార్టీ నేతలపై ఎందుకు నమ్మకం పెట్టుకోవడం లేదనేది.. రాజకీయ వర్గాలను సైతం ఆశ్చర్య పరుస్తున్న ప్రశ్న. గతంలో బీజేపీ సిద్దాంత పార్టీ. పార్టీలో చేరికలకు ఆపరేషన్లు చేసే వారు కాదు. బీజేపీ సిద్ధాంతాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని కింది స్థాయి నుంచి ఎదిగిన వారే నేతలుగా ఉంటారు. కిషన్ రెడ్డి.. లక్ష్మణ్.. ఇంద్రసేనారెడ్డి ఇలాంటి వారంతా.. ఆ తరహా నేతలు. కానీ ఇప్పుడు.. బీజేపీని చూస్తే.. మొత్తం ఇతర పార్టీల నుంచి వచ్చిన వారే ఉంటున్నారు. వారికే ప్రాధాన్యం లభిస్తోంది. దీని వల్ల కింది స్థాయి నుంచి పని చేసుకుంటూ వస్తున్న వారికి నిరాశ కలుగుతోంది. తమ పని పనిచేయడం అవసరమా అన్న భావన కలుగుతోంది. పార్టీలో చేరే వారు ప్రజా నేతలా అంటే కానే కాదన్న వాదన ఉంది. కేవలం బీఆర్ఎస్ లో కొన్ని పదవులు అనుభవించడమే వారి ప్లస్ పాయింట్. అంత మాత్రానే సీట్లు ఇచ్చేస్తారా ?. ఇలా వచ్చిన వారు పార్టీని అంటి పెట్టుకుని ఉంటారా?



## ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

- ఏఏఆర్ఓ తాసిల్దార్ యాదగిరి రెడ్డి

**జయభేరి, మార్చి 15:**

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏ ఏఆర్ఓ, శామిర్ పేట్ తాసిల్దార్ యాదగిరి రెడ్డి తెలిపారు.శామిర్ పేట్ తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. శనివారం మూడు గంటల నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో పార్టీలకు సంబంధించిన కటౌట్లు, బ్యానర్లు, పార్టీల జెండాలు తీసివేయాలని చెప్పారు. ఏ పార్టీ వారైనా సభలు సమావేశాలు నిర్వహించాలంటే అనుమతులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ పార్లమెంట్ ఎన్నికలు అయ్యేంతవరకు అమల్లోకి ఉంటుందని చెప్పారు. వివిధ పార్టీలకు సంబంధించిన వాల్ పోస్టర్లు, బ్యానర్లు, ప్రహరీ లపై రాతలు ఉంటే వెంటనే తీసేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపిటిసి



**జయభేరి, మార్చి 16 :**

ప్రజలు ఇబ్బంది పడకుండా మౌలిక సదుపాయాలు కల్పించడానికి మరిన్ని నిధుల కోసం కృషి చేస్తానని అలియాబాద్ గ్రామ ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్ అన్నారు. శనివారం గ్రామంలో సిసి రోడ్డు , డ్రైనేజీ నిర్మాణాల పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనిత లాలయ్య , ఎంపిటిసి సగ్గు శ్రీనివాస్ , వార్డు సభ్యుడు కనకల లింగం , ముద్దం సంజీవరెడ్డి , గుదే కుమార్ , గౌరారం రమేష్ , బట్టు నాగరాజు , నరేష్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కమీషనర్ కు ఫిర్యాదు



**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సుతారిగూడ చెరువులోకి డ్రైనేజీ నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశ్ ముదిరాజ్, గ్రామ నాయకులు శనివారం మున్సిపల్ కమీషనర్ రాములు కు ఫిర్యాదు చేశారు. చెరువు సమీపంలో ఉన్న సీఎంఆర్ కళాశాలల నుండి వెలువడే డ్రైనేజీ నీటిని కళాశాల యాజమాన్యం చెరువులోకి వదులుతున్నారని దీంతో చెరువులోకి డ్రైనేజీ నీరు చేరి కలుషితం అవుతున్నాయని, చేపలు చనిపోతున్నాయని ఫిర్యాదు పేర్కొన్నారు. నీరు కలుషితం అవ్వడంతో దుర్వాసన వెలువడి ప్రజలు, ప్రయాణికులు అనారోగ్యానికి గురవుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వైద్యశిబిరం




**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి మెడికల్ యూనివర్సిటీ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత ప్రారంభించగా అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున శిబిరంలో పాల్గొన్నారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన పలు సూచనలు చేశారు. దంత సమస్యలు, నివారణ చర్యలపై విద్యార్థులకు ప్రిన్సిపాల్, వైద్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పవన్ కుమార్, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తుదిదశకు చేరుకున్న చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు

- చర్లపల్లిలో ప్రస్తుతం మనుగడ లోనున్న లైన్లలోనే రైళ్లరాకపోకల నిర్వహణ

**జయభేరి, చర్లపల్లి:**

చర్లపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి మరికొన్ని వారాల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగర ప్రాంతంలో రైళ్లు ప్రధానంగా మూడు ప్రధాన టెర్మినల్స్ అయిన సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు కాచిగూడ ద్వారా సేవలు అందిస్తున్నాయి. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్నరద్దీ అవసరాలను తీర్చడానికి, జంట నగరానికి పశ్చిమ భాగంలోని లింగంపల్లిని మరొక టెర్మినల్ స్టేషన్గా అభివృద్ధిచేయబడింది. ఇదే వరవడిని ముందుకు తీసుకెళ్ళే దిశలోభాగంగా చెర్లపల్లి రైల్వేస్టేషన్ను మరో టెర్మినల్ స్టేషన్గా అభివృద్ధి చేయబడుతుంది.చర్లపల్లి హైదరాబాద్ కు తూర్పు వైపున ఉంది. ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది మరియు ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానానికి సమీపంలో సౌకర్యవంతంగా ఉండడమే కాకుండా జంట నగర ప్రాంతంలో ఉన్న ఇతర రైలు టెర్మినల్స్లో రద్దీని తగ్గించడం మరియు ముఖ్యంగా నగరం తూర్పు భాగంలోని ప్రయాణీకులకు సేవలను అందించడానికి కూడా ఈ స్టేషన్ను టెర్మినల్ స్టేషన్గా అభివృద్ధి చేస్తున్నారు. స్టేషన్లో వచ్చే ఇతర ప్రధాన సౌకర్యాలు: బస్ బే, కోచ్ ఇండికేషన్ బోర్డులు మరియు రైలు సూచన బోర్డులతో పాటు 4వీలర్, 3వీలర్ మరియు టూవీలర్ వాహనాలకు తగిన స్థలం, అన్ని ప్లాట్ఫారమ్లలో పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్, యట్ ఏ గ్లాన్స్ బోర్డులు, 24 గంటలు సి.సి.టి.వి నిఘా వ్యవస్థ మొదలైనవి.

## కవిత అరెస్టును నిరసిస్తూ భారీ ధర్నా

**జయభేరి, మేడ్చల్:**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. జవహర్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బాలాజీ నగర్ చౌరస్తాలోని నిరసనలు మిన్నంటాయి. బీజేపీతో పాటు మోదీకి 'ఈడీ'గం చేస్తున్న దర్యాప్తు సంస్థకు వ్యతిరేకంగా నగర బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలు చేపట్టాయి. లోక్సభ ఎన్నికల ముందర కావాలనే కవితను అరెస్టు చేశారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేస్తూ, రాజకీయంగా ఎదుర్కోలేకనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలకు తెర లేపారని ధ్వజమెత్తారు. ఆడబిడ్డ అని కూడా చూడకుండా రాత్రివేళ హడావుడిగా ఢిల్లీకి తరలించిన తీరుపై కార్యకర్తలు, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా దేవరకొండ పట్టణంలో మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటున్న మోడీ ప్రభుత్వం అని ఆయన అన్నారు. సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ తీరా లోకసభ ఎన్నికలకు ముందు అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షలకోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు.ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి,రాజినేని





వెంకటేశ్వర రావు,రమావత్ దస్రు నాయక్,PACS చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,గాజుల ఆంజనేయులు,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముక్కమల్ల బాలయ్య,మాధవరం జనార్ధన్ రావు,మునగాల అంజిరెడ్డి,తోటకురి పరమేష్,అరేకంటి రాములు,పల్స వెంకటయ్య,వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తూలిసిరాం,రమావత్ రమేష్,రాఘవ చారి,ఎర్ర యాదగిరి,రమావత్ నర్సింహా,సిరాసనవడా శ్రీను,గెలమోని శ్రీను,గొర్ల శ్రీనివాస్ యాదవ్,రంగా రెడ్డి,జయప్రకాష్ నారాయణ,మహమ్మద్ రైస్,సత్తార్,జనీబాబా,వాడిత్య బాలు, బాబా,గొడుగు వెంకటయ్య, శ్రీను,పల్స్ కటం గౌడ్,చెల్లమల్ల విజయ్,బొడ్డుపల్లి మహేందర్,పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు,,ఎర్ర విజయ్,నాగరాజు,జమిర్,రవి,గుండాల వెంకట్, కడరీ మల్లేష్,వెంగల్ రావు,సంజీవ,చంద్రమౌళి,హరికృష్ణ, వెంకటేష్,దిప్ల, రూప్ల,నజీర్,ప్రవీణ్,శ్రీను,తదితరులు ఉన్నారు.

# మూడు రకాల నేరాలకు పాల్పడ్డ ప్రణీత్

**జయభేరి, హైదరాబాద్, మార్చి 16:**



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. నిందితుడు 3 రకాల నేరాలకు పాల్పడినట్లు గుర్తించారు. సాక్ష్యాల చెరిపివేత, ప్రజా ఆస్తుల ధ్వంసం, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ ట్యాంపరింగ్ కు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. మొత్తం 17 కంప్యూటర్ల ద్వారా ఫోన్ల ట్యాపింగ్ చేసినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 4న పాత హార్డ్ డిస్కులు ధ్వంసం చేయడం సహా ఏళ్ల తరబడి సీక్రెట్ గా సేకరించిన డేటా మొత్తాన్ని ఎన్నికల ఫలితాల రోజు చెరిపేసినట్లు వెల్లడించారు. కాగా, ఈ కేసు విచారణకు ఉన్నతాధికారులు ఆరుగురి సభ్యులతో టీంను ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్ ఏసీపీ విచారణాధికారిగా ఉండగా.. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఫిలింనగర్ ఇన్ స్పెక్టర్, ఎస్సైలు ఉన్నారు. నిందితుడు నుంచి 3 సెల్ ఫోన్లు, ఓ ల్యాప్ టాప్ స్వాధీనం చేసుకున్నారు.అయితే, ప్రత్యేక టీం విచారణలో ప్రణీత్ రావు పలు కీలక విషయాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. 'అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతిపక్ష నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా, రియల్ ఎస్టేట్ పెద్దలకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశా. ఈ సమాచారాన్ని అప్పటి ఎస్పీ స్థాయి అధికారుల నుంచి ఎస్ఐబీ చీఫ్ వరకూ అందరికీ అందజేశాను. కొందరు నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశాను. చాలామంది అధికారులు, ప్రజా ప్రతినిధుల వాట్సాప్ ఛాటింగ్స్ పై నిఘా పెట్టాను. ఫోన్ ట్యాపింగ్ సమాచారాన్ని అధికారులకు ఇచ్చా. అప్పటి ఎస్ఐబీ మాజీ చీఫ్ ఆదేశాలతో మొత్తం డేటాను ధ్వంసం చేశాను. సెల్ ఫోన్స్, హార్డ్ డిస్కులతో పాటు వేలాదిగా పత్రాలు ధ్వంసం చేశా.' అని ప్రణీత్ రావు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.ప్రస్తుతం చంచల్ గూడ జైలులో 14 రోజుల రిమాండ్ లో ఉన్న ప్రణీత్ రావును మరోసారి విచారించేందుకు ప్రత్యేక అధికారుల బృందం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆయన్ను వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ లో కోరినట్లు తెలుస్తోంది. ప్రణీత్ రావు విచారణలో వెల్లడించిన అధికారులను విచారించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఎస్ఐబీలోని ఎస్వోటీ ఆపరేషన్ హెడ్గా ఉన్న సమయంలో డీఎస్పీ ప్రణీత్రావు రాజకీయ నాయకులు, ఎన్జీవోలు, పౌర హక్కుల నేతలతో పాటు మావోయిస్టులు, ఉగ్రవాద కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఈ క్రమంలో ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. తెలంగాణ అసెంబ్లీ ఫలితాల రోజు రాత్రి 9 గటల సమయంలో ఆయన లాగర్ రూమ్కు వెళ్లి హార్డ్ డిస్క్లతో పాటు డాక్యుమెంట్లను ధ్వంసం చేశారు. ఆ సమయంలో ఎస్వోటీ లాగర్ రూమ్ సీసీ కెమెరాలను ఆఫ్ చేయించారు. దాంతో ఆయన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఫోన్ల ట్యాప్ చేశారని ఆరోపణలకు పట్టు చిక్కినట్లయింది.

లాగర్ రూమ్లో ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లేకుండా చేసి వెళ్లిపోయారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ప్రతిపక్ష నేతలైన కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లను ప్రణీత్ రావు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీస్ శాఖ ఈ వ్యవహారాన్ని సీరియస్గా తీసుకుని దర్యాప్తు చేపట్టింది. కేసు దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు పక్కా ఆధారాలు సేకరించి మార్చి 12న రాత్రి సిరిసిల్ల జిల్లాలోని ఆయన నివాసంలోనే ఆయన్ను అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి రాత్రికి రాత్రే ఆయన్ని హైదరాబాద్కు తరలించారు.




# యువతలో జోష్‌తో పాటు.. డోంట్ వర్రీ చిచ్చా..

విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'రత్నం'. హరి దర్శకత్వం వహిస్తున్నారు. కార్తికేయన్ సంతానం నిర్మాత. ప్రియాభవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి 'డోంట్ వర్రీ చిచ్చా..' అనే పాటను విడుదల చేశారు. ఈ పాటకు దేవిశ్రీప్రసాద్ బాణీలు అందించడంతో పాటు స్వయంగా ఆలపించారు. శ్రీమణి సాహిత్యాన్నందించారు. యువతలో జోష్‌తో పాటు స్ఫూర్తిని కలిగించే గీతమిదని, చక్కటి ఫిలాసఫీతో కూడుకొని ఉంటుందని విశాల్ తెలిపారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఏప్రిల్ 26న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నామని నిర్మాత చెప్పారు.



# కష్టమైనా ఇష్టంతో చేశా

బాబీ సింహా, మకరంద్ దేశ్ పాండే, అనుశ్రీ ప్రధాన పాత్రల్లో యాట సత్యనారాయణ దర్శకత్వంలో, గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన చిత్రం 'రజాకార్'. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. ఈ నేపథ్యంలో అనుశ్రీ సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు. 'రజాకార్' ఈ నేల కథ. సినిమాకి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు చాలా ఎమోషనల్ అవుతున్నారు. సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకుల కళ్ళలో దేశభక్తి కనిపించింది. వందేమాతరం, భారత్ మాతాకీ జై అనే నినాదాలు థియేటర్స్‌లో మార్మోగడం చూసి, ఇలాంటి సినిమాలో భాగమైనందుకు ఆనందంగా అనిపించింది. ఈ చిత్రంలో నిజాం భార్యగా కనిపించా. కథ చెప్పినపుడు ఈ పాత్ర పోషించడం సవాల్‌గా అనిపించింది. ఈ పాత్ర కోసం మూడు నెలలు పాటు మెథడ్ ట్రైనింగ్ కూడా తీసుకున్నా. 'రజాకార్'లో నటించడం చాలా గొప్ప అనుభవం. చాలా మంది ప్రముఖ నటులతో కలసిపని చేసే అవకాశం దక్కింది. బాబీ సింహా, రాజ్ అర్జున్‌తో పాటు మకరంద్ దేశ్ పాండే లాంటి అద్భుతమైన యాక్టర్స్ తో స్క్రీన్ పంచుకోవడం గొప్ప అనుభూతి. మోడలింగ్ నుంచి కెరీర్ మొదలుపెట్టాను. 2018లో చత్తీస్‌ఘడ్ నుంచి మిస్ ఇండియా పోటీల్లో కూడా పాల్గొన్నాను" అని చెప్పారు.



# ఐటెం సాంగ్ ఎందుకు చేయాల్సి వచ్చిందో..

పుష్ప సినిమాలో సమంత ఐటెం సాంగ్ చేయడం అప్పట్లో ఒక సంచలనంగా మారింది. టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న సమయంలో సమంత ఇలాంటి నిర్ణయం తీసుకుందేంటి అని అంతా ఆశ్చర్యపోయారు. అయితే ఊ అంటావా.. సాంగ్‌కు ఓకే చెప్పడం వెనుక ఉన్న ఆసక్తికరమైన విషయాలను సమంత బయటపెట్టింది. ఇండియా టుడే నిర్వహించిన కాంక్లేవ్2024లో పాల్గొన్న సమంత.. తన వ్యక్తిగత విషయాలపైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. పుష్ప సినిమాలో ఊ అంటావా మావ.. ఊఊ అంటావా మావ పాట చేయడం.. తన దృష్టిలో ఫ్యామిలీమ్యాన్ వెబ్‌సిరీస్‌లో రాజీ పాత్ర చేయడం వంటిదే అని సమంత చెప్పింది. ఆ సమయంలో సలహాలు అడగడానికి మన చుట్టూ ఎవరూ లేకపోవడమే మంచిదని అనిపించిందని తెలిపింది. ఎందుకంటే తప్పులు చేయడం.. వాటి నుంచి కావాల్సిన మనోధైర్యాన్ని పొందడం అప్పుడే నేర్చుకున్నా అని చెప్పింది. తన గురించి తాను అన్వేషించుకునే క్రమంలోనే ఐటెం సాంగ్ చేయాల్సి వచ్చిందని తెలిపింది. ఊ అంటావా మొదటి షాట్ చూసి భయంతో వణికిపోయానని తెలిపింది. అప్పట్లో తనపై తనకు ఎప్పుడూ ఆత్మవిశ్వాసం ఉండేది కాదని.. ఇతర అమ్మాయిల్లా అందంగా కనిపించనని అనుకునేదాన్ని అని సమంత బయటపెట్టింది. దీనివల్ల చాలా అసౌకర్యంగా ఫీలయ్యేదాన్ని అని చెప్పింది. గ్లామర్ విషయంలోనే కాదు.. తాను ఈ స్థాయికి రావడానికి ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నానని చెప్పింది. అయితే నటిగా ఎదుగుతున్న తరుణంలో తన సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమించానని చెప్పింది. ఇప్పటికీ వాటిని అధిగమించేందుకు పోరాడుతూనే ఉన్నానని తెలిపింది. ఒక రకంగా తన లోపల ఉండిపోయిన దెయ్యాలను అంతం చేసే అవకాశం వచ్చిందని పేర్కొంది. సిటాడెల్ వెబ్‌సిరీస్‌ను కూడా ఎంతో కష్టతరమైన పరిస్థితుల్లో చిత్రీకరించారని సమంత చెప్పింది. ఆ సమయంలోనే ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని తెలిపింది. కానీ ఇప్పుడు తనను చూసి తాను ఎంతగానే గర్వపడుతున్నా అని చెప్పుకొచ్చింద. అయితే మళ్లీ స్పెషల్ సాంగ్స్ చేస్తారని మీడియా అడగ్గా.. మళ్లీ చేయనని చెప్పేసింది. అది తనకు ఇప్పుడు సవాలు ఎంత మాత్రం కాదని స్పష్టం చేసింది.

# చంపిందెవరు?

తమిళ నటుడు విజయ్ సేతుపతికి తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. 'విక్రమ్', 'జవాన్' చిత్రాలతో హిందీలోనూ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించాడు. సేతుపతి బాలీవుడ్ నటి కత్రినాకైఫ్‌తో జోడీ కట్టాడంటే మంచి అంచనాలే ఉంటాయి. వీరిద్దరి కాంబోలో సంక్రాంతికి తమిళం, హిందీ భాషల్లో విడుదలైన సినిమా 'మెర్రీ క్రిస్మస్'. బాక్సాఫీస్ దగ్గర ఓ మోస్తరు టాక్ తెచ్చుకున్న ఈ సినిమా ఓటీటీలో మంచి స్ట్రీమింగ్ సొంతం చేసుకుంటున్నది. తమిళం, హిందీతోపాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా ఉంది. ఇక కథలోకి వెళ్తే.. ఆల్బర్ట్ (విజయ్ సేతుపతి) ఓ హత్య కేసులో ఏడేండ్లు జైలుశిక్ష అనుభవిస్తాడు. సత్ప్రవర్తన కారణంగా ముందుగానే విడుదల అవుతాడు. జైలు నుంచి ముంబయి నగరానికి వస్తాడు. నగరమంతా క్రిస్మస్ సందడి నెలకొని ఉంటుంది. ఇంట్లో ఒంటరిగా ఉంటే తోచక ఓ హోటల్‌కు వెళ్తాడు ఆల్బర్ట్. అక్కడ అతనికి మరియా (క్రతినాకైఫ్) పరిచయం అవుతుంది. భర్త జెరోమీతో ఆమెకు విభేదాలు ఉంటాయి. తన కూతురి విషయంలో భర్త తీరు నచ్చదు. ఒంటరిగా ఫీలవుతున్న మరియాకు తొలిపరిచయంలోనే ఆల్బర్‌ట్‌పై ఇష్టం కలుగుతుంది. తనతో డేట్‌కు రావాల్సిందిగా అతణ్ని ఇంటికి ఆహ్వానిస్తుంది. కూతుర్ని పడుకోబెట్టి ఇద్దరూ బయటికి వెళ్తారు. మళ్లీ ఇంటికి వచ్చేసరికి మరియా భర్త జెరోమీని ఎవరో షూట్ చేసి చంపేస్తారు. మరియా పోలీసులకు ఫోన్ చేయాలని అనుకుంటుంది. కానీ, ఆల్బర్ట్ ఆమెకు తన గతం చెబుతాడు. తనతో ఆమెను చూస్తే పోలీసులు అనుమానిస్తారనీ, అది ఆమెకే ప్రమాదమనీ చెబుతాడు. ఆల్బర్‌ట్‌ను ఇంటినుంచి వెళ్లిపోమంటుంది మరియా. తర్వాత రోనీ అనే మరో వ్యక్తిని మరియా ఇంటికి తీసుకొస్తుంది. ఇంతకీ మరియా ఇంట్లో ఏం జరిగింది? జెరోమీది హత్యా, ఆత్మహత్యా? ఆల్బర్ట్ గతం ఏమిటి? రోజీని (రాధికా ఆప్టే) ఎందుకు చంపాడు? మరియా కోసం ఆల్బర్ట్ ఏం చేశాడన్నది మిగిలిన కథ.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com